జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు : 10




**నూతన వధూవరులను ఆశీర్వాదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య**



### రెండోసారి తెరుచుకున్న సాగర్ ప్రాజెక్టు

# రేడియల్ క్రస్ట్ గేట్లు

సాగర్ ప్రాజెక్టుకు
కొనసాగుతున్న వరద ఉధృతి
ప్రాజెక్టు 8 గేట్ల నుంచి పాలధారల
కృష్ణమ్మ పరుగులు
ఇన్ ఫ్లో 65842,ఔట్‌ఫ్లో
110277, క్యూసెక్కులగా ఉంది

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కృష్ణమ్మ పరుగులు తీస్తుంది, ఆదివారం ఉదయం ప్రాజెక్టు రెండు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు,ఈ ఏడాదిలో ప్రాజెక్టు గేట్లు రెండోసారి తెలుసుకున్నాయి,



# ఆకస్మిక తనిఖీ

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించనున్నారని మున్సిపల్ అధికారులు వెల్లడించారు,



# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

# యువత స్వశక్తితో ఎదగాలి



ప్రభుత్వ ఉద్యోగాల కోసం కాలయాపన కన్నా
స్వయం ఉపాధి తో అభివృద్ధి చెందాలి
చిన్న పెట్టుబడులతో భవిష్యత్తులో
పై స్థాయికి ఎదగాలి
మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య
యాదవ్, శానంపూడి సైదిరెడ్డి

యువత స్వశక్తితో ఎదగాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లు అన్నారు.

వార్త 5లో

# ఆకస్మిక తనిఖీ

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆగస్టు 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):





నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఆదివారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏ ఎం సి యు, సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ, తదితర విభాగాలను తనిఖీ చేసి డాక్టర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో ఎంత మంది పేషెంట్స్ ఉన్నారని.....? ఐ సి లో ఎన్ని బెడ్లు ఉన్నాయని..... ? అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రధాన ఆస్పత్రికి వస్తున్న వారి వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ విభాగం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రేడియాలజీ విభాగం దూరంగా ఉన్నందున నడవలేని పేషెంట్లకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా ఎక్స్ రే తీయించడం జరుగుతుందని, నడవగలిగే వారిని వీల్ చైర్ మీద రేడియాలజీ కి తీసుకెళ్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. అన్ని విభాగాలు పరిశీలించిన తర్వాత మందులు, వైద్య సేవలు, టెస్టులు, ఇతర పరీక్షల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకించి నిరంతర వర్షాల వలన సీజనల్ వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారని, వారందరికీ తగిన వైద్య చికిత్సలు అందించేలా డాక్టర్లు, సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండాలని, మందులు ఇతర ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో సైతం ఎలాంటి నిర్లక్ష్యం, ఇబ్బంది లేకుండా రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వర్ ,ఆర్ ఎం ఓ కిరణ్ కుమార్, టి ఎస్ ఎం ఐడిసి రాజశేఖర్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



నల్గొండ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)

నల్గొండ మండల పరిధిలోని దండంపెల్లి గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు పండుగను అక్కడి ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు చిన్నారులు బోనాలను పసుపు కుంకుమలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువ కులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## రెండోసారి తెరుచుకున్న సాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్లు

### సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి

### ప్రాజెక్టు 8 గేట్ల నుంచి పాల ధారల కృష్ణమ్మ పరుగులు

### ఇన్ ఫ్లో 65842,ఔట్‌ఫ్లో 110277,

### క్యూసెక్కుల గా ఉంది

నాగార్జునసాగర్ ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కృష్ణమ్మ పరుగులు తీస్తుంది, ఆదివారం ఉదయం ప్రాజెక్టు రెండు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు,ఈ ఏడాదిలో ప్రాజెక్టు గేట్లు రెండోసారి తెలుసుకున్నాయి,ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుడుతుండడంతో సాయంత్రానికి 8 గేట్ల ను ప్రారంభించారు, ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో65842 క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా,ఔట్‌ఫ్లో 110277 క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది ప్రాజెక్టు 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 64800 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ప్రాజెక్టు గేట్లు రెండోసారి తెలుసుకోవడంతో అందులో ఆదివారం వీకెండ్ కావడంతో సాగర్ లో పర్యాటకులు సందడి చేశారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ఆదివారం సాయంత్రానికి పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కొనసాగుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 312 .0450 టీఎంసీలుగా ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 6465,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 7518,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 29394,క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా 94194,క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో ఆరోగ్య సంరక్షణ సమావేశంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నాగార్జునసాగర్ ఆగస్టు10 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించనున్నారని మున్సిపల్ అధికారులు వెల్లడించారు, మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,మధ్యాహ్నం 3:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం,లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం ఏర్పాటు,చేయనున్నారు, ఈ సమావేశానికి పాల్గొననున్న అధికారుల బృందం,ఏ సి ఎల్ బి.సి ఈ ఓ మరియు బృందం,నైస్, ఫౌండేషన్ ,ప్రతినిధులు,ఎంఎస్ఓ. పెద్దవూర,డి.ఎం హెచ్ ఓ,డిప్యూటీ డి.ఎం. హెచ్ ఓ.డి.సి హెచ్ ఎస్ డి.టి డి ఓ,డి. డబ్ల్యూ.ఓ. తహసీల్దార్,ఎంపి డి ఓ.ఎంసి.డి పిఆర్.ఓ. పాల్గొననునరని వెల్లడించారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య

నార్కట్ పల్లి,ఆగస్టు 10( ప్రజా జ్యోతి):

పట్టణా కేంద్రానికి చెందిన చెందిన వల్లపు మల్లేష్ యాదవ్ – మంజుల గార్ల కుమార్తె లక్ష్మి ప్రసన్న – విజయ్ కుమార్ యాదవ్ వివాహ మహోత్సవం ,పల్లేప హాడ్ గ్రామానికి చెందిన పజ్జూరి నవ్య జలంధర్ రెడ్డి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి ,మరియు జాల సైదులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్,మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను , కొండ సత్యనారాయణ,జిట్టా యాదయ్య ,ముంత రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముత్యాలమ్మ,గ్రామ దేవతల బోనాలు



**వలిగొండ ఆగస్టు 10 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముత్యాలమ్మ, మరియు గ్రామదేవతల బోనాలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను పసుపు కుంకుమలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా శీత్ల భవాని పజా కార్యక్రమం

**మల్లేపల్లి, ఆగస్టు 10,(ప్రజాజ్యోతి):**

గిరిజనులు ప్రతి ఏటా నిర్వహించే సీత్లాభవాని పండుగను కొండమల్లేపల్లి మండలంలోని బంజారా భవన్ వద్ద బంజారా సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు, పశుపక్ష్యాధులు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని గిరిజన నాయకులు సీత్ల భవానీకి దూప దీప నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్, మల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు , బంజారా సంఘం ఉద్యోగస్తులు, బావోజిలు, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లి దయతో గ్రామంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగం**

**అన్నెం అంజిరెడ్డి, పెదకాపు కొప్పుల శంబిరెడ్డి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఎడ్ల బండి ప్రభల ఊరేగింపు**

**కోదాడ రూరల్ ,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):**





గ్రామ దేవతలను ఆరాధించడం వలన గ్రామంలో ప్రజలు, పాడి పంటలుతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని రామలక్ష్మి పురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, పెద్దకాపు కొప్పుల శంబిరెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా ప్రభలను ముస్తాబు చేసి గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపుతో గ్రామంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, పాడి పంటలపై గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు. ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభలు ముస్తాబుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభలు భారీ ప్రదర్శనతో పట్టణంలో గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి. ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపు అన్నెం వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అన్నెం వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం సత్యనారాయణ రెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**

**కోదాడ టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):**



యువత తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోడబాలు ఉన్నత పాఠశాలలో డి కోదాడ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ దాతలు వేనేపల్లి శ్రీనివాసరావు మహేంద్ర కుమార రెవెన్యూ అధికారి జానకిరామ్ రెడ్డి అధ్యాపకులు మంద శ్రీనివాసరావు ఈదుల కృష్ణయ్య ఎక్సైజ్ అధికారి ఎండి ఖలీల్ భాయ్ పిడి విశ్వజ్ఞచారి జాతీయ వాలిబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్ పిడి వాలీబాల్ క్రీడాకాలు సతీష్ గోపి

# ఘనంగా ముత్యాలమ్మకు,గ్రామ దేవతలకు బోనాలు

నిడమానూరు, ఆగస్టు10 (ప్రజా జ్యోతి):మండలంలోని మార్లగడ్డ క్యాంపు, నారమ్మ గూడెం,రేగులగడ్డ వివిధ గ్రామాల్లోని ప్రజలు ముత్యాలమ్మకు, గ్రామదేవతలకు బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను పసుపు,కుంకుమలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి,కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఆపదలో ఉన్నవారికి కాకతీయ సేవా సమితి అండగా ఉంటుంది

**కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత**

**నిరుదే విద్యార్థులకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**కోదాడ టౌన్ ,ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):**



ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ ధర్మపత్ని వీరేపల్లి సత్యవతి స్మారకార్థం 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామని గుర్తు చేశారు. సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రామారావు, గంట సత్యనారాయణ, కొత్త బ్రహ్మయ్య, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, తమ్మినేని భ్రమరాంబ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్న మాజీ సర్పంచ్ భూక్యా సూర్య నాయక్ పై చర్యలు తీసుకోండి

**మఠంపల్లి ఆగస్టు 10 ప్రజా జ్యోతి**





మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామ పరిధిలో స్థానిక రైతులు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మా గ్రామాన్ని ఆనుకుని పూర్వం నుంచి బంధం ఉందిని,ఈ బంధం నుంచి 1952 లో క్రింద ఉన్న రాఘవపురం,మిగడం పాడు తండా,గుండ్లపహాడ్ గ్రామాల పొలాలకు సాగునీరు పోవుటకు అప్పుడు వెంకటరంగయ్య అనే రైతు చెన్నాయి పాలెం మరియు యతవకీళ్ల గ్రామ శివారు సర్వే హద్దు దగ్గర నుండి చెక్ డాం నిర్మించి దాదాపు 6000 మీటర్ల కాలువను తీసుకెళ్లారు. అప్పుడు ఆ కాలువ తీసేటప్పుడు ఇరువైపులా రోడ్డు మార్గం ఉండేది.దానికి సంబంధించిన రైతులు మొత్తం రోడ్డును కలుపుకున్నారు.దాదాపు 30 మంది రైతులు తమ భూములకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ మధ్యన తమ సొంత ఖర్చులతో వెంకట రంగయ్య బంధం కాలువ ప్రక్కన నుంచి రోడ్డు మార్గం వేశారు.భూక్యా సూర్య నాయక్ అనే రైతు గత 30 సంవత్సరాల క్రితం పంగలూరి ధనుంజయ అనే రైతు దగ్గర నుండి ఖరీదు చేసినప్పుడు ఆ అగ్రిమెంట్లో పైన ఉన్న రైతుల పొలాలకు పోవుటకు దారి ఇవ్వాలి అని రాసుకున్నారని మరియు ఖరీదు చేసేటప్పుడు ఆ అగ్రిమెంట్లో బిల్ ముక్తా గా కొన్నాడని దాని ప్రకారం వెంకట్ రంగయ్య బంధం కాలువ ప్రక్కన నుండి ప్రభుత్వ నక్ష ప్రకారం పైన రైతులు రోడ్డు వేసుకున్నారు.గతంలో ఉన్న రోడ్డును కలుపుకున్న మాజీ ప్రజా ప్రతినిధి అప్పటి రాజకీయ అండదండలతో ఇప్పటివరకు అక్కడ ఉన్న రైతులకు నానా రకాల ఇబ్బందులు పెడుతున్నారని పైన రైతులు వాపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని చిన్న సన్నకారు రైతులు మాజీ ప్రజా ప్రతినిధి భూక్యా సూర్య నాయక్ చేస్తున్న అరాచకాల గురించి న్యాయం కోసం ఏళ్లపాటు చూడాల్సి వస్తుందని అక్కడి రైతులు వాపోతున్నారు.వెంకట రంగయ్య బంధం కాలువకు సంబంధించి ఈ మధ్యనే మంత్రి ఉత్తమ్ రెడ్డి రెండు కోట్ల నిధులు మంజూరు చేశారని అక్కడ రైతులు చెబుతున్నారు.దీనిపై తప్పుడు నివేదిక ఇస్తున్న భూక్య సూర్య నాయక్ పై ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ మన్మథ కుమార్




**చౌటుప్పల్, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి )**

ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ మన్మద కుమార్ అన్నారు. ఆదివారం ఏర్పాటు విలేకర్ల సమావేశంఅయన మాట్లాడుతూ ..వాట్సప్‌ల ద్వారా వచ్చే లింక్‌లను ఓపన్ చేయరాదన్నారు.లాటరీ తగిలిందని, బహుమతి వచ్చిందని అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. ఇన్‌కమ్ ట్యాక్స్ రీఫండ్ వచ్చిందని వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు అధికారులు ఎవరూ ఓటీపీలు అడగరని, తెలియని వ్యక్తులకు ఓటీపీ చెప్పకూడదని సూచించారు. వాట్సాప్‌లో వచ్చే తెలియని లింకులను కూడా క్లిక్ చేయొద్దని, ఒక క్లిక్ మీ బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తున్నాను సూచించారు. ప్రతీ ఒక్కరు హెల్ప్‌లైన్ 100ను వినియోగించు కోవాలని, అదేవిధంగా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే గోల్డెన్ అవర్‌లోనే 1930కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం

**౹౹చౌటుప్పల్, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి )**

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అధ్యక్షుడు ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ ముందు భాగంలో ఉన్న అద్దె గదులకు తిరిగి వేలం పాట నిర్వహించేలా కమిటీ తీర్మానం చేసిందని తెలిపారు. అంతకు ముందు పాలకవర్గంతో కలిసి ఆయన చెట్లను నాటారు. అనంతరం నూతన టార్పాలిన్లు, ధాన్యం శుభ్రం చేసే యంత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసేన రెడ్డి, ఎలిమినేడు పి ఎస్ సి ఎస్ చెర్మన్ రఘుమా రెడ్డి,చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, పాల్గొన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

**భువనగిరి,ఆగస్టు 10**

(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో,యాదాద్రి భువనగిరి జిల్లా,ఎం జె ఎఫ్ మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు,ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్,జర్నలిస్ట్ మిత్రులు భువనగిరి బ్రదర్స్ జన్మదిన సందర్భంగా వారికి పూల మాల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు,ప్రజలకు వార్తలు,సమాచారం అందిస్తూ తమదైన శైలిలో ముద్ర వేసుకొని యాదాద్రి జిల్లా లో నే పేరుగాంచిన జర్నలిస్ట్ లుగా మంచి పేరు తెచ్చుకున్న, సోదరులు,నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చూపించే అక్రమార్కుల ఆట కట్టించే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు ఇంతియాజ్ ఇస్తియాక్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు భార్య పిల్లల తొ కుటుంబ సభ్యులతో జీవించాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బర్రె నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## జే ఏం జే ఆధ్వర్యంలో ఘనంగా యూత్ ఫెస్ట్...

**నాగార్జునసాగర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**

ఆగస్టు8,9 న కర్నూల్ జే యం జె సొసైటీ అధ్వర్యంలో,2025 యూత్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యావేత్తలు,తత్వవేత్తలు పాల్గొని యువతకు కావలసిన సామాజిక, సాంకేతిక విషయాలను జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో వివరించారు. దీనిలో భాగంగా స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాల నుండి ప్రిన్సిపల్ రెవరెండ్.సిస్టర్ లలితా శ్యామల స్వయంగా తమ విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహించారు.అదేవిధంగా అక్కడ నిర్వహించిన పలు పోటీల్లో



విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచినట్లు అంతేకాక సాంస్కృతిక కార్యక్రమాల్లో ద్వితీయ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు,ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యా నికి ఉపాధ్యాయులకు,విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మ ముత్యాలమ్మ బోనాల పండుగ

**నార్కట్ పల్లి, ఆగస్టు 10( ప్రజా జ్యోతి ):**

యాదవుల ఆరాధ్య దైవం పెద్దిరాజు పెద్దమ్మ, ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం రోజున మండల పరిధిలోని కొండపాక నీ గూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల కొమ్మనబోయిన మలేష్ యాదవ్, సారీ గొల్ల దాసరి కృష్ణయ్య, దాసరి శివరాజ్, శివ రవి, నగేష్ యాదవ్, మహా లింగం, యాదయ్య, దాసరి నరసింహ, జనార్ధన్, గుండెబోయిన మల్లేష్ యాదవ్, ఐలయ్య, గిరి, నరసింహ, శివరాజ్, శివ, ఐలయ్య, సత్యనారాయణ, సాయి తేజ, మనీ, రవి, శంకర్, లింగస్వామి, మల్లేష్ యాదవ్, పరమేష్, గ్రామస్తులు, మరియు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# యువత స్వశక్తితో ఎదగాలి

## ప్రభుత్వ ఉద్యోగాల కోసం కాలయాపన కన్నా స్వయం ఉపాధి తో అభివృద్ధి చెందాలి

## చిన్న పెట్టుబడులతో భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలి

## మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి





కోదాడ టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):

యువత స్వశక్తితో ఎదగాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన లు లూలూ ఫ్యాషన్స్ స్టోర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తూ కాలయాపన చేయడం కంటే స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవడం మేలన్నారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారాన్ని ప్రారంభించి భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలన్నారు. తాము ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ట్రెండ్ కు సరిపోయే విధంగా నాణ్యమైన వస్త్రాలను విక్రయించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లూలూ ఫ్యాషన్స్ స్టోర్ యజమాని కార్తీక్ తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంభాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ ఆగస్టు 10 ప్రజా జ్యోతి

వలిగొండ పట్టణ కేంద్రంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇటీవల మరణించిన యాట శంకరయ్య,పబ్బు అండాలు పోలేపాక నర్సమ్మ, పోలెపాక శశాంక్, రచ్చ శ్రీను ,ఎగే నవీన్, బత్తిని స్వామి గౌడ్ ల కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, వంగాల అశోక్ గౌడ్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న,మైసొల్ల ప్రవీణ్, కొండూరు సాయి, పాల్గొన్నారు.

# బీసీ 42 శాతం రిజర్వేషన్ లకు చట్టబద్ధత కల్పించకుండా వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిని గద్దెదించాలి..జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి



వలిగొండ ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అమలుకు చట్టం చేయకుండా వాటికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపి పై సామాజిక వర్గాలు చైతన్యమై ఢిల్లీ గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్,మల్లు లక్ష్మి, రాష్ట్ర నాయకులు జి రాములు లతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయకుండా నిర్లక్ష్యంతో బీసీల పట్ల వ్యతిరేక భావంతో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లుపై తీవ్ర వ్యతిరేకంగా మాట్లాడడం బీసీల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధిని అర్థం రుజువు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుండి గెలిచిన 8 మంది ఎంపీలు పార్లమెంట్లో నోరు మెదకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. పైగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేది లేదంటూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని వెంటనే బీసీలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, మల్లు లక్ష్మిలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులపై గిరిజనులపై మైనార్టీలపై అణగారిన వర్గాల ప్రజలపై పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు చేస్తుందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, తప్పట్ల స్కైలాబ్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,గోకారం మాజీ సర్పంచ్ సిర్పంగి శ్రీరాములు,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, నాయకులు వడ్డెబోయిన వెంకటేష్, వనం రాజు,నారి రామస్వామి, రాపోతు వెంకులు, ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భువనగిరి బ్రదర్స్ జర్నలిస్ట్ సోదరుల జన్మదిన వేడుకలు



భువనగిరి,ఆగస్ట్ 10(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు,ఎంజే ఎఫ్ మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా,అధ్యక్ష కార్యదర్శి లు భువనగిరి బ్రదర్స్ ఎండి ఇస్తియాక్ అహ్మద్,ఎండీ ఇంతియాజ్ అహ్మద్ జన్మదిన వేడుకలను 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్, నాజిమా,సలావొద్దీన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్,కాంగ్రెస్ నాయకులుసయ్యద్ ఆబెద్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూల మాల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ నిర్భయంగా నిజాన్ని వెలికి తీసి అపరాధుల యాంటి సోషల్ యాక్టివిటీస్ చేసే,వ్యక్తుల గుండెల్లో నిద్రపోతు ప్రజలకు,ప్రభుత్వానికి అండగా ఉంటూ,ఎప్పటికప్పుడు సమాచారం వార్తలు అందిస్తున్న డైనమిక్ విలేకరులు,సోదరులు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యలతో భార్య పిల్లలతొ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఎండీ వసీమ్ ఇమ్రాన్ ఖాన్ ఎండీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా బోనాల పండుగ

నేరేడుచర్ల ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి)



నేరేడుచర్ల పట్టణంలోని 5వ వార్డు నర్సయ్య గూడెం లో ముత్యాలమ్మ బోనాల వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు ఎత్తుకొని గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి చీరలు,గాజులు, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. వర్షాలు బాగా కురవాలని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని వేడుకున్నారు. అనంతరం గ్రామం లోని పలువురు చెట్ల కిందకు వెళ్లి వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి జాతీయ రహదారిపై దగ్ధమైన స్కూటర్



నార్కట్ పల్లి, ఆగస్టు10(ప్రజాజ్యోతి )

మండల పరిధిలోని ఏపీ లింగోటం సమీపంలో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న స్కూటీ లో నుండి మంటలు చెలరేగాయి. ఇది గమనించిన వాహనదారుడు వెంటనే అప్రమత్తమై బండి దిగడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో స్కూటర్ పూర్తిగా దగ్ధమైంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు పోలిసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు భీమా కు దరఖాస్తు చేసుకోవాలి

పాలక వీడు, ఆగష్టు 10(ప్రజా జ్యోతి):



1-8-2024నుండి 5-6-2025 వరకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు బీమాకు 13- 8- 2025లోగా దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు చేసుకోవటానికి ఒక దరఖాస్తు ఫారం. రైతు ఆధార్ కార్డు. రైతు పొలం పుస్తకం. నామిని యొక్క ఆధార్ కార్డు. జిరాక్స్ తీసి దరఖాస్తు నింపి మండల వ్యవసాయ అధికారి ఆఫీస్ కి రైతు స్వయంగా వచ్చి ఇవ్వాలి ఇచ్చినట్లయితే ఆగస్టు 15 నుండి రైతు బీమా కి అర్హత పొందుతారు రైతు ఏ కారణం చేతరేనా చనిపోతే ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు నామిని కి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది కాబట్టి రైతుల ఉపయోగించుకోగలరు. దరఖాస్తారుడు 14బి8బి1966నుండి14బి8బి2007 మధ్యకాలం లో పుట్టిన వారికి మాత్రమే దరఖాస్తు చేసుకోవలని పాలక వీడు మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు.